
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 204 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.18.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# డేటా సెంటర్లకు రాయితీలపై అధ్యయనం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: డేటా సెంటర్లకు వివిధ రాష్ట్రాలు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు, వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. డేటా సెంటర్లకు భూ కేటాయింపులో హేతుబద్ధత ఉండాలనీ, వీటికోసం వివిధ ప్రాంతాల్లో కల్పిస్తున్న మౌలిక వసతుల కల్పన, భూ సేకరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ పరిహారం నిర్ణయం విషయంలో ఉదారంగా ఉండాలని సూచించారు. రైతులను పిలిచి మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిహారం నిర్ణయించాలని చెప్పారు. రూ.వేల కోట్లతో పెట్టుబడులు పెట్టే సంస్థలు భూమిపై పెట్టే పెట్టుబడి చాలా స్వల్పమనీ, కంపెనీలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే త్వరగా పనులు పూర్తి చేసుకుంటారని అన్నారు.

అనంతరం ఆయన పురపాలకశాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్వీ కర్ణన్, సృజన, వినయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మెన్లు, డిప్యూటీ చైర్మెన్లతో త్వరలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇతర అంశాలను వారికి వివరించాలని సూచించారు. తాను స్వయంగా ఆ సమావేశానికి హాజరై, నూతనంగా ఎన్నికైన వారితో మాట్లాడాతానని తెలిపారు.పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణపై ఆయన అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. మున్సిపాల్టీల్లో ప్రకటనల ఆదాయం పెంచుకోవాలని సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో మల్టీలెవల్ పార్కింగ్, స్కైవాక్ మార్కెట్లపై అధ్యయనం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. రాజధాని హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పడిన గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పారిశుధ్యం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. తానే స్వయంగా ఆయా మున్సిపాల్టీల్లో ప్రత్యక్ష పరిశీలనకు వస్తానన్నారు. ఎక్కడైనా చెత్త కనపడితే సహించేది లేదనీ, విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య నిర్వహణ పరిశీలన కోసం ఆయా నగర పాలక సంస్థల



కమిషనర్లు తెల్లవారు జామున ఆరు గంటలకే క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ప్రకటనల ఆదాయం పెంపుదల పాలసీపై మాట్లాడుతూ నగరంలో కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలనీ, ఎలక్ట్రిక్, ఇతర కేబుళ్లు, సీసీ కెమెరాలు, ప్రకటనల బోర్డులు వాటిపైనే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో ప్రయివేటు భూముల్లోనూ మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు.

నెక్లెస్ రోడ్డు పక్కన పలు ప్రాంతాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. ముంబయి, అహ్మదాబాద్, బెంగళూర్‌ల్లోని ప్రకటనల ఆదాయంతో నగరంలో వస్తున్న ఆదాయాన్ని సరిపోల్చాలని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రకటనలకు 10 శాతం బోర్డులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా పీపీపీ, ఇతర నమూనాల్లో ఆదాయం సమకూర్చుకునే అంశంపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ సిస్టమ్ అనుసరించాలని అధికారులను ఆదేశించారు. పార్కుల వివరాలు సేకరించాలనీ, వాటి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అంతకుముందు జరిగిన డేటా సెంటర్ల సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లో మోగనున్న నగారా!

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఏప్రిల్ నెలలో నగారా మోగనుంది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరిలో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. అయితే తమిళనాడు, అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ గడువు జూన్ 15 నాటికి ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈసీ అధికారులు ఇప్పటికే ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో పర్యటిస్తూ ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగా 2021లో పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది విడతల్లో పోలింగ్ నిర్వహించారు. అసోంలో రెండు, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో ఈసీ ఎన్నికలు నిర్వహించింది. మరోవైపు, ఆయా రాష్ట్రాల్లో ఈసీ నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. పుదుచ్చేరిలో ఇప్పటికే ఓటర్ల తుది జాబితాను కూడా ప్రకటించారు.

# 23న రాష్ట్ర క్యాబినెట్ భేటీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జీహెచ్‌ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించిన దరిమిలా గ్రేటర్‌లో ఆస్తుల విభజన, ఉద్యోగుల సర్దుబాటే ప్రధాన ఎజెండాగా రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 23న భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఆ రోజు మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యాబినెట్ సమావేశం కానుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీలుగా విభజించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మహానగర పాలక సంస్థకు ఇప్పుడున్న ఆస్తులు, అప్పులను మూడు కార్పొరేషన్లకు పంచాల్సి ఉంది. వాటి అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతమున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని సర్దుబాటు చేయాల్సి ఉంది. ఈ అంశంపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. దీంతోపాటు త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్, ఆ మేరకు అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై క్యాబినెట్‌లో చర్చించనున్నారు. పోలీస్, వైద్యం, ప్రజారోగ్యం తదితర కీలక శాఖల్లోని ఖాళీ పోస్టుల భర్తీపై కూడా మంత్రి వర్గం సమాలోచనలు చేయనుంది. గత క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు, పురోగతిపై కూడా మంత్రివర్గం చర్చించనుంది.

# బయో వరల్డ్‌గా మారడం తథ్యం




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: లైఫ్ సైన్సెస్‌రంగంలో సుస్థిరాభివృద్ధి తెలంగాణలోనే సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దానికి అవసరమైన ప్రభుత్వ విధాన రూపకల్పన, వాతావరణం హైదరాబాద్ సొంతమని తెలిపారు. దీనివల్లే కేవలం రెండేండ్లలో జీవవిజ్ఞాన రంగంలో రూ.73వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో మంగళవారం బయో ఏషియా అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే బయో ఏషియా తన పేరును దాటి బయో వరల్డ్‌గా మారుతుందనీ, దానికి కావల్సిన అన్ని సౌకర్యాలు, సంపద సృష్టిలో రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందని స్పష్టంచేశారు. 23 ఏండ్ల క్రితం బయోఏషియా ప్రారంభమైనప్పుడు హైదరాబాద్‌కు ఉన్న గుర్తింపునకు, ఇప్పటికీ అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచిందనీ, ఆనాటి దూరదృష్టి ఉన్న నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు వంటి అనేక బలాల ఆధారంగా హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్‌లో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగిందని వివరించారు.

ఇటీవలే దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వం తన కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించిందనీ, జీనోమ్ వ్యాలీని విస్తరించామనీ గుర్తుచేశారు. ప్రపంచస్థాయి పరిశోధన, ఆవిష్కరణల కోసం 'వన్-బయో'ను ప్రారంభించి, గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేస్తూ, అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. బయోఏషియా అంతర్జాతీయ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4 వేల మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారనీ, వారందరికీ తెలంగాణ ప్రభుత్వం స్వాగతం పలుకుతున్నదని చెప్పారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ అంతా ఇక్కడే ఉన్నారనీ, సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), బయోటెక్ వంటి రంగాల సమ్మేళనంతో అసాధారణమైన ఫలితాలను సాధించవచ్చన్నారు. హైదరాబాద్‌లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం వంటి అంతర్జాతీయ గుర్తింపును పొందుతుందనే విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా జీవవిజ్ఞాన రంగంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి, తెలంగాణ రైజింగ్-2047 విజన్ గురించి వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను గమనిస్తే పరిశోధనా సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమనే విషయం తెలుస్తున్నదని అన్నారు. దానికి కావల్సిన విశ్వసనీయ, స్థిరమైన భవిష్యత్ కోసం మంచి వాతావరణాన్ని కల్పిస్తూ బల్క్‌డ్రగ్స్ నుంచి బయాలజిక్స్ వరకు, ఆవిష్కరణల నుంచి తయారీ వరకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి కృతనిశ్చయంతో అందరికీ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# తొర్రూరు మున్సిపాలిటీ కోసం ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఉత్కంఠకు తెరదించుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఇరు వర్గాల బలాబలాలు సమానంగా ఉండటంతో అధికారులు 'లక్కీ డ్రా' పద్ధతిని అనుసరించారు. ఈ డ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి, రెండో వార్డు సభ్యుడు శ్రవణ్ కుమార్ విజేతగా నిలిచారు. దీంతో ఎన్నికల అధికారి ఆయన పేరును అధికారికంగా ప్రకటించి పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పదవి కోసం జరిగిన హోరాహోరీ పోరులో చివరకు అదృష్టం కాంగ్రెస్ అభ్యర్థిని వరించింది. అయితే, తన రాజకీయ కంచుకోటగా భావించే తొర్రూరు మున్సిపాలిటీ చేజారిపోవడంతో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి లోనై మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు.

తొర్రూరులో బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేకపోయిన ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తల కష్టాన్ని తలుచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. "ప్రాణాలకు తెగించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేను ఇప్పుడు ఏం సమాధానం చెప్పాలి?" అంటూ ఆయన కంటతడి పెట్టారు. నాయకులు కేసీఆర్ అంటే ప్రజల్లో ఎంత అభిమానం ఉన్నా, అధికార పార్టీ సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విప్ బీర్లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు

ఆలేరు రూరల్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారు..శెభాష్ అంటూ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం ఆయన సీఎంను కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరిన విషయం తెలిసిందే. ఉత్కంఠభరిత



వాతావరణంలో జనగామ మున్సిపాలిటీ కూడా ' హస్త ' గతమైంది. ఇక్కడ విప్ బీర్ల ఆయిలయ్య ప్రచారం నిర్వహించిన వార్డుల్లో కాంగ్రెస్ గెలుపొందింది. చైర్ పర్సన్ కడకంచి బాలమణి ఎన్నికలో ఆయన కీలక భూమిక పోషించారు. ఇలా సమన్వయంతో ముందుకు సాగితే రానున్న జడ్పీ ఎన్నికల్లో కూడా అద్భుత ఫలితాలు వస్తాయంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు తెలిసింది. మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విప్ అయిలయ్య విజ్ఞప్తి చేయగా, సీఎం సానుకూలంగా స్పందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి........:

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.






ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో సమావేశమైన అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ హైమద్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లో ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్లు మంజూరైన వారి మార్కౌట్ పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్

## కొండాపూర్ తెలంగాణ భవన్లో మొక్కలు నాటిన భోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,

నిర్మల్ ఫిబ్రవరి 17 అమృత్ తెలంగాణ, రాష్ట్ర సాధకుడు రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, జన్మదినన్నీ పురస్కరించుకొని కొండాపూర్ తెలంగాణ భవన్లో మొక్కలు నాటిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, నిర్మల్ గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ అశోక, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ ప్రవేశపెట్టిన హరిత హారంతో రాష్ట్రమంతా పచ్చని వాతావరణాన్ని తీసుకువచ్చారు భావితరాల భవిష్యత్తు కోసం ఆయన సంకల్పమే ఈరోజు పచ్చని వాతావరణాన్ని ఏర్పాటు చేశారు అందులో భాగంగా ఈరోజు ఆయన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. బి ఆర్ ఎస్ మండల కన్వీనర్స్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# అదిలాబాద్ పట్టణంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



కెసిఆర్ జన్మదిన సందర్భంగా సంబరాల దృశ్యం




చాందటి గ్రామ సర్పంచ్ అఖిలేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామంలో ఉన్న బి ఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది....


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : కెసిఆర్ మాజీ ముఖ్యమంత్రిగా స్థాపించిన సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి మోడీ సైతం ఆచరించడం జరుగుతుందని..కెసిఆర్ ఆలోచన విధానం భారతదేశంలో కూడా పథకాలు అందేలా చేశాయని జోగు ప్రేమేందర్ అన్నారు..మంగళవారం బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ బాపూజీ కెసిఆర్ గారి పుట్టినరోజు వేడుకలను.మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ఆధ్వర్యంలో,పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ కార్యాలయంలో మొక్కను నాటారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా స్థాపించిన సంక్షేమ పథకాలు, ప్రధానమంత్రి మోడీ సైతం ఆచరించడం కెసిఆర్ ఆలోచన విధానం నేడు భారతదేశంలో కూడా పథకాలు అందేలా చేశాయని జోగు ప్రేమేందర్ ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు తదితరు పాల్గొన్నారు

# ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.








వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 17 అమృత్ తెలంగాణ హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఓటరు మ్యాపింగ్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఓటరు ప్రోజెని మ్యాపింగ్‌లో మరింత వేగవంతం చేయాలని సూచించారు. 2002 వివరాలతో ప్రస్తుత వివరాలను సరిపోల్చి మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రక్రియను అమలు చేయాలని, రోజువారీగా మ్యాపింగ్ వివరాలను సమర్పించాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా ప్రోజెని మ్యాపింగ్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో: భారీ విజయోత్సవ ర్యాలీ, సంబరాలు



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తల దృశ్యం




విజయోత్సవ సందర్భంగా ప్రజలకు నమస్కారం చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జాజిపిత గాంధీజీకి పూలమాలవిస్తున్న చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ కంది శ్రీనివాస్ రెడ్డి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పీఠం దక్కించుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆదిలాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్,హౌహౌమాజీ టీపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, ఆలేటి అశ్విన్ రెడ్డి లు కలిసి చైర్మన్ గా ఎన్నికైన బండారి అనూష సతీష్ విజయోత్సవ ర్యాలీ లో పాల్గొన్నారు. గుస్సాడి, డిజే చప్పుల్ల నడుమ కార్యకర్తలు నాయకులు బాణాసంచా పేలుస్తూ ఉత్సాహంగా భారీ ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కిసాన్ కాంగ్రెస్,హౌహౌకార్మిక అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# జోగు రామన్న గృహనిర్బంధం.. అప్రజ స్వామికం.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ కాగజ్ నగర్ మున్సిపల్ చైర్మన్ కార్యవర్గం ఎన్నిక విషయంలో కాంగ్రెస్ పార్టీ తన ఇన్చార్జిలను నియమించగా అదేవిధంగా బి ఆర్ఎస్ పార్టీ కూడా జోగు రామన్న ని ఇన్చార్జిగా నియమించడం జరిగింది. జోగు రామన్న కాగజ్ నగర్ వెళ్ళిన సందర్భంగా పోలీస్ అధికారులు ముందస్తు గెస్ట్ హౌస్ లో. గృహ నిర్భంధం చేయడం అప్రజ స్వామికం.. దీనిని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నది...

## తిరుమల చారిటబుల్ ట్రస్ట్‌లివారి ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్లో లో మహా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది










అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తిరుమల చారిటబుల్ ట్రస్ట్‌లివారి ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలొ రైల్వే స్టేషన్లో లొ మహా అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లిట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్ మరియు ట్రస్ట్ సభ్యులు,బండ మల్లికార్జున్, సామల రవి మణి , బండ సునీల్, బండ అవినాష్,,మాధస్తూ శంకర్, ఖ=ఖ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుర్ర నరేష్, రాజు యాదవ్,బండారి నరేష్, కదసు దేవేందర్ , చావరియ సాయి కిరణ్ పాల్గొనడం జరిగింది..

# ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.






వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ, మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, జిల్లా ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్, ఎన్నికల విభాగం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నార్నూర్‌లో ఐసిటి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ నార్నూర్ మండల కేంద్రంలోని సరస్వతి మహిళా సమైక్య భవనంలో స్వాశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐసిటి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, సాంకేతిక శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మహిళా సంఘాల సభ్యులకు 'సమవేషి అజీవిక యోజన' పథకం అమలుపై అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని, రాష్ పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రతి మహిళా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, డిఆర్డీఓ రవీందర్, స్థానిక సర్పంచ్ కావేరీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఫ్యాకల్టీ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ వద్ద 'ష్యూర్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని' ఆయన జెండా ఊపి ప్రారంభిచి సంస్థ రూపొందించిన అవగాహన కరపత్రాలను స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చట్ట ప్రకారం వివాహానికి అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండి ఉండాలని స్పష్టం చేశారు. ఈ వయస్సు కంటే తక్కువ ఉన్న వారికి పెళ్లి చేయడం నేరమని, ఒకవేళ బాల్య వివాహం చేస్తే తల్లిదండ్రులు, బంధువులతో పాటు దానికి సహకరించిన ప్రతి ఒక్కరినీ నేరస్తులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలో 'ష్యూర్' ఎన్జీవో చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులకు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన భవిష్యత్తును అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ప్రచార రథం పై ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో భాగంగా సంతకాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, జిల్లా సంక్షేమ అధికారి కె. మిల్కా, జిల్లా అర్బన్ తాసిల్దార్ శ్రీనివాస్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్, సిబ్బంది సంపత్ కిరణ్, సౌజన్య, రామకృష్ణ, సూపర్వైజర్లు మరియు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సంపూర్ణ అభియాన్ 2.0 లో భాగంగా నార్నూర్ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సంపూర్ణ అభియాన్ 2.0 లో భాగంగా నార్నూర్ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సంపూర్ణత అభియాన్ 2.0 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ఏప్రిల్ 14, 2026 నాటికి విజయవంతంగా పూర్తి చేయాలని లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 6 నెలల నుండి 6 ఏళ్ల లోపు పిల్లలకు అదనపు పోషకాహారం అందించడం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని మార్చి 15 నుండి ముమ్మరం చేయాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు డేటా నమోదు కోసం కొత్త టాబ్లెట్లు పంపిణీ చేస్తామని, తద్వారా పర్యవేక్షణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. సంపూర్ణ అభియాన్ 2.0 లో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ క్రింద నార్నూర్ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అందరూ ప్రతిజ్ఞ చేసి అనంతరం సంబంధిత పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిఆర్డీఓ రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, మహిళ సంఘాల సభ్యులు, మండల, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయం ఏర్పాటుతో నైపుణ్యాభివృద్ధి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ యువత, విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నైపుణ్యాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం నార్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన డిజిటల్ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్యతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఈ గ్రంథాలయం మంచి అవకాశమని తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఇది ఉపయోగకరమని చెప్పారు. డిజిటల్ యుగాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటర్నెట్ సౌకర్యంతో కూడిన సిస్టమ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ దేకో సంస్థ ద్వారా ఐదు ల్యాప్‌టాప్‌లు అందించబడినట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులు ఆన్‌లైన్ కోర్సులు, మోటివేషనల్ వీడియోలను ఉచితంగా వీక్షించవచ్చన్నారు. గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు అందుబాటులో ఉంచాలని, గ్రామ పంచాయతీ సమన్వయంతో నిర్వహణ చేపట్టాలని సూచించారు. మండలంలో ఐటీ స్కిల్ సెంటర్, ఇంగ్లీష్ ఫౌండేషన్ లెర్నింగ్ ప్రోగ్రామ్, త్వరలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యువత వ్యసనాలు, మొబైల్ దృష్టి మరల్చే అలవాట్లకు దూరంగా ఉండి వసతులను వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు.

ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడం వల్ల పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడగలరన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, సర్పంచ్ కావేరీ, డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవో పుల్లారావు, తహసిల్దార్ రాజలింగు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్ ఆదిలాబాద్ నియోజకవర్గంలో పలు పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు



భూమి పూజ చేస్తున్న ఆదిలాబాద్ ఎంపీ జి నాగేష్ మరియు ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మరియు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్ ఆదిలాబాద్ నియోజకవర్గంలో పలు పాఠశాల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మామిడిగూడ -- TWPS పాఠశాల అదనపు తరగతి గదులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం -- రూ. 20 లక్షలు. చిట్యాలభోరి -- TWPS పాఠశాల అదనపు తరగతి గదులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం -- రూ. 80 లక్షలు చించిఘాట్ -- పాఠశాల అభివృద్ధి పనులు అదనపు తరగతి గదులు మరియు ఇతర మౌలిక సదుపాయాలు -- రూ. 45 లక్షలు. ఈ కార్యక్రమాల ద్వారా మొత్తం రూ. 1 కోటి 45 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదివాసి మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా విద్యార్థుల హాజరు మరియు విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు జి నగేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆదిలాబాద్ ప్రాంతంలో విద్య, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థుల వాలంటరీ సర్వీస్



పెద్దవూర :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం బట్టుగూడెం గ్రామంలోని ఇష్టకామేశ్వర స్వామీ ఉత్సవాలలో భాగంగారు మహా శివరాత్రి పురస్కరించుకొని జాతరలో స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు వాలంటరీ సర్వీస్ అందించారు. అక్కడ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటం,భక్తులను క్రమ సంఖ్యలో పంపించడం, భోజన సమయంలో వారికీ వడ్డించటం, తదితర పనులను స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవలందించారు. గ్రామస్తులు మరియు గ్రామ సర్పంచ్ కుతాటి సంధ్య అభ్యర్థన మేరకు విద్యార్థులు వాలంటరీ సర్వీస్ అందించారు. స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు, స్కౌట్స్ అండ్ కెప్టెన్ శివరాం విద్యార్థులతో కలిసి పని చేశారు. గ్రామస్తులు భక్తులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను అభినందించారు.

# కేటీఆర్ చెప్పిన జోగు రామన్న వినలేదు మీడియా సమావేశంలోలి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఫైర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 21 స్థానాలు గెలుచుకున్న బీజేపీ కి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తాను స్వయంగా ఫోన్ చేసి కోరానని, వెంటనే తప్పకుండా మద్దతు ఇస్తామని కేటీఆర్ చెప్పినప్పటికీ, జోగు రామన్న కేటీఆర్ మాట వినకుండా కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కాంగ్రెస్ కు ఎట్టి పరిస్థితుల్లో మద్దతివ్వం మని కేటీఆర్ చెప్పారని, కానీ స్థానికంగా జోగు రామన్న కాంగ్రెస్ లో చేరేది ఉంది కాబట్టే కేటీఆర్ మాట వినకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాయల్ శంకర్ మాట్లాడుతూ... గత మున్సిపల్ పాలకవర్గంలో తన కొడుకు చేసిన అవినీతిని బీజేపీ ఎక్కడ బయట పెడుతుందోననే భయంతో జోగు రామన్న బిజెపి కి మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. తాను సీఎం రేవంత్ రెడ్డికి అమ్ముడు పోయాడని ఆరోపణలు చేస్తున్న జోగు రామన్న మాదిరిగా తాను ఎవరికి అమ్ముడుపోయే పరిస్థితిలో లేనన్నారు. జోగు రామన్న మాదిరిగా లుచ్చ రాజకీయాలు చేయాల్సిన పని తనకు లేదన్నారు. రామన్న కు ఉన్న రాసలీలల సీడీ లు తనకు లేవన్నారు. నీతి తప్పి రాజకీయాలు చేసిన జోగు రామన్నకు త్వరలో హిందువులు, ఆదిలాబాద్ ప్రజలు త్వరలో చీపుర్లతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో లాలా మున్నా. జోగు రవి. ధోని జ్యోతి హనుమన్లు . దినేష్ మోటోలియా. శ్రీకాంత్. గంటా జీవన్ . రాకేష్. సాయి. గోరక్. శివ బండారి సంతోష్. పద్మ. భీమ్సేన్ రెడ్డి .సతీష్.. సూర్య. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గంజాయి సాగు చేసిన వ్యక్తి అరెస్ట్, రిమాండ్

జొన్న పంటలో గంజాయి సాగు చేస్తున్న నిందితుడు.
92 గంజాయి మొక్కలు స్వాధీనం.
స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 9.2 లక్షలు.
బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
జైనథ్ సిఐ జి శ్రావణ్
ఈరోజు బేల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జైనథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణ్ కుమార్ గారు వివరాలు వెల్లడించారు.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తేదీ 16.02.2026 న విశ్వసనీయ సమాచారం మేరకు బేలా పోలీస్ స్టేషన్ పరిధిలోని సాత్నాల మండలం దౌనా గ్రామ శివారులో చెక్‌డ్యామ్ వెనుక అటవీ భూమిలో ఒక వ్యక్తి అక్రమంగా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడని సమాచారం అందింది. వెంటనే బేలా ఎస్ఐ ఎల్. ప్రవీణ్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు.ఆ వ్యవసాయ భూమిలో జొన్న పంట మధ్య అంతర పంటగా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు గుర్తించారు. మొత్తం 92 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అందులో 46 మొక్కలు పీకేసి కొంతవరకు ఎండబెట్టినవి, మిగతా 46 మొక్కలు నిలువుగా పెరిగినవి. స్వాధీనం చేసిన గంజాయి మొక్కల అంచనా విలువ సుమారు రూ.9,20,000/–గా ఉంటుంది.

ఈ కేసులో నిందితుడి పేరు:

చంకటి బాపురావు ఏ చకటి బౌరావు , తండ్రి: భీమా, వయస్సు: 75 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: దౌనా గ్రామం, సాత్నాల మండలం.

అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, అతని పై క్రైమ్ నెంబర్ 44/2026, అండర్ సెక్షన్ ఎన్డీపీఎస్ యాక్ట్ 1985 సెక్షన్ 8(b) r/w 20(a)(i) ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన ఎల్. ప్రవీణ్ ఎస్ ఐ బేల మరియు సిబ్బందిని అభినందించారు.

గంజాయి, మాదక ద్రవ్యాల సాగు, రవాణా, విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. గంజాయి సాగు పట్ల గంజాయి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు వారికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు.

# పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు

ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతి లేదు.
ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ప్రమాదాలను నివారించడానికి ఆంక్షలు.
రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కొనసాగుతున్న సందర్భంగా ఆంక్షలు.
ట్రాఫిక్ సిఐ బి ప్రణయ్ కుమార్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పట్టణంలోని తాంసి బస్టాండ్ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ప్రమాదాలను నివారించే ఉద్దేశ్యంతో పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ బి. ప్రణయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భారీ వాహనాలను పట్టణంలోకి అనుమతించబోమని తెలిపారు. రైల్వే బ్రిడ్జి పనులు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని పేర్కొన్నారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ట్రాఫిక్ సీఐ బి. ప్రణయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు ఉదయం స్థానిక మావల నుండి వచ్చే వాహనాలు తిరుమల పెట్రోల్ బంక్ వరకు మరియు రైల్వే స్టేషన్ వరకు, ఆర్టీవో కార్యాలయం రైల్వే గేటు నుండి ఐ లవ్ ఆదిలాబాద్ వరకు లోపల పట్టణంలో పూర్తి ఆంక్షలు వర్తించనున్నట్లు తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

అమృత్ తెలంగాణ తాంసి మండల్ న్యూస్ బిఆర్ఎస్ పార్టీ అదినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భశీగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిని చేసిన జామిడి సర్పంచ్ ఈరగొల్ల అశోక్ తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న గొప్ప పోరాట యోధుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి విద్యార్థులు జన్మదిన శుభకాంక్షలు తెలపడం జరిగింది



కెసిఆర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ చేస్తున్న జామిడి సర్పంచ్ అశోక్

# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్



కావ్య పాప గ్లామర్ ఫీస్ట్ ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప 'మసూద' సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత 'బలగం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ 'ఉస్తాద్' సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. బాలీవుడ్, హాలీవుడ్ కనెక్షన్! ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది.

# చిరు సాబ్.. ఏజ్ పెరుగుతుందా? తగ్గుతుందా?



బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎన్నో అవార్డులు.. మరెన్నో ఘనతలు.. ఇంకెన్నో రివార్డులతో ఎప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించి మెప్పించారు. తన యాక్టింగ్, వేరే లెవెల్ డ్యాన్స్ తో ఒక బ్రాండ్ గా ఎదిగిన ఆయన.. ఇప్పటికీ కుర్ర హీరోలకు గట్టిపోటీనిస్తూ దూసుకుపోతున్నారు. ఆరు పదుల వయసులో కూడా ఇంకా కుర్రాడిలాగే కనిపిస్తుంటారు చిరు. ఎప్పటికప్పుడు ఫొటో షూట్స్ తో సందడి చేస్తుంటారు. తన యంగ్ లుక్స్ తో ఆకట్టుకునే చిరు లేటెస్ట్ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సింపుల్ అండ్ మోడ్రన్ డ్రెస్ వేసుకున్న ఆయన.. గార్డెన్ లో కిర్రాక్ పొజులు ఇచ్చారు. బ్లాక్ గూగుల్స్ పెట్టుకున్న మెగాస్టార్.. వేరే లెవెల్ లో ఉన్నారని చెప్పాలి. ప్రస్తుతం చిరంజీవి.. కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. బాస్ అదరగొట్టేశారని ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. వయసు పెరుగుతుందో.. తగ్గుతుందో అర్థం కావడం లేదని అంటున్నారు. సింపుల్ సూపర్బ్ అని చెబుతున్నారు. యంగ్ జనరేషన్ కు ఆయన అన్ని విషయాల్లోనూ ఇన్స్పిరేషన్ అని అంటున్నారు. ఇక చిరు సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం విశ్వంభర మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. సోషియో ఫాంటసీ కథాంశంతో బింబిసార ఫేమ్ వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఆ సినిమా.. వచ్చే ఏడాది సమ్మర్ లో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. నిజానికి సంక్రాంతికి సినిమా రిలీజ్ కావాల్సి ఉన్నా పలు కారణాల వల్ల వాయిదా పడింది.

# స్టార్ హీరోయిన్ స్టన్నింగ్ లుక్ వైరల్ శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్



పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్ పరిచయం అవసరం లేదు. ఇటీవల కొన్ని వివాదాలతో ఈ బ్యూటీ పేరు నిరంతరం హెడ్ లైన్స్ లోకొచ్చింది. తనకు 2024 తీపి చేదుగుళికల మిశ్రమం. మరోవైపు లక్షలాది మంది ఫాలోవర్స్ తో సోషల్ మీడియాల్లో టాప్ స్టార్ గా వెలిగిపోతోంది జాకీ. ఇంతకుముందు ప్రభాస్ సాహెూ లోను జాక్విలిన్ ప్రత్యేక గీతంలో నర్తించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అక్షయ్ కుమార్ హౌస్ ఫుల్ 5 చిత్రంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. ఇప్పుడు నటుడు సోనూసూద్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఫతేలో నటించింది. ఇది సోనూ, జాకీ ఇద్దరికీ కొత్త ఎత్తులకు తీసుకెళ్లే హై ఆక్టేన్ యాక్షన్ చిత్రం అని చెబుతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ సోమవారం ఆవిష్కరించారు. ఇందులో జాక్వెలిన్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాలలో జాక్విలిన్ ఎనర్జీ అందరి దృష్టిని ఆకర్షించింది. ట్రైలర్ లాంచ్‌లో మాట్లాడుతూ, జాక్వెలిన్ తన సహనటుడు, దర్శకుడు సోనూతో కలిసి పనిచేసిన అనుభవం గురించి వెల్లడించింది. కథ విన్నప్పుడే సోనూ కళ్లలో నాపై చాలా నమ్మకం కనిపించింది. దర్శకుడిగా అతడి అభిరుచిని చూశాను. అందుకే ఈ చిత్రం చేయాలని భావించాను అని జాక్వెలిన్ గుర్తుచేసుకుంది. చాలా ఫ్రెష్ గా ఉండే పాత్రలో నటించాను. ఈ సినిమా కథనం చాలా శక్తివంతంగా ఉంటుందని కూడా జాకీ చెప్పింది. సోనూ సూద్‌తో కలిసి పని చేయడం అద్భుతమైన శక్తిని ఇచ్చిందని దర్శకుడిగా అతడు చక్కని పాత్రను పోషించాడని కూడా కితాబిచ్చింది. ఈ లెజెండ్ సోను దర్శకత్వంలో నటించడం చాలా భిన్నమైన అనుభవం. నాలో ఉన్న బెస్ట్ ని బయటకు తీసుకురావడానికి నిబద్ధతతో పని చేసాడని జాకీ ప్రశంసించింది.






# మేఘాశుక్లా హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com